రోడ్ల అభివృద్ధికి నిరంతర కృషి

అంజుమాన్‌బాడలో కార్పొరేటర్ లావణ్యతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, డిసెంబర్ 20 : అంబర్‌పేట నియోజకవర్గంలో ఉన్న అన్ని రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని అంజుమాన్ బాడలో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట తదితర డివిజన్లలో ఉన్న బస్తీలు, కాలనీల్లో ఇప్పటికే చాలా వరకు సీసీ, బీటీ, వీడీసీసీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థలను కూడా నెలకొల్పామని చెప్పారు. గత ఐదేండ్లుగా చేసిన అభివృద్ధే కాకుండా ఇంకా ఏయే బస్తీలలో రోడ్ల నిర్మాణం, మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఏర్పాటు కాలేదో గుర్తించి కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించేలా వారికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పాదయాత్రల ద్వారా గుర్తించిన సమస్యలకు ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరుకు పంపించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేష్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, ప్రభాకర్, లక్ష్మీ, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గన్‌పార్క్‌నకు లక్ష్మీనారాయణ పేరు పెట్టాలి

తెలంగాణ తొలి ఉద్యమ నేత దివంగత లక్ష్మీనారాయణ ముదిరాజ్ పేరును గన్‌పార్క్‌నకు పెట్టాలని ఆయన కుమారుడు, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యుడు ఎన్. వినయ్‌కుమార్‌ముదిరాజ్ శుక్రవారం సైదులు, గోనె ప్రకాశ్‌లతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వినయ్ ముదిరాజ్ తెలిపారు. – అబిడ్స్, డిసెంబర్ 20

23న మెగా జాబ్ ఫెయిర్

అంబర్‌పేట, డిసెంబర్ 20 : యునైటెడ్ వే హైదరాబాద్(హంటర్) ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ సోమవారం మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. అంబర్‌పేట ప్రేంనగర్, గ్రీన్ ల్యాండ్స్ హోటల్ దగ్గర ఉండే కమ్యూనిటీహాల్ వద్ద ఈ జాబ్ ఫెయిర్ ఉంటుందని అన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, పీజీ చదివిన వారికి సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డాటా ఎంట్రీ, బీపీఓ, వాయిస్ ప్రాసెస్ అండ్ నాన్ వాయిస్ ప్రాసెస్, ఫ్రంట్ ఆఫీస్ లలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుడ్ కమ్యూనికేషన్, ప్రజెంటేషన్ స్కిల్స్ అవసరమన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ జాబ్ ఫెయిర్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నం. 9581800270లో సంప్రదించాలని కోరారు.

ఫిబ్రవరి 1 నుంచి ఓపెన్ బేసిక్ ఎడ్యుకేషన్ పరీక్షలు

కాచిగూడ, డిసెంబర్ 20 : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్(ఎన్ఐఓఎస్) ఓపెన్ బేసిక్ ఎడ్యుకేషన్(ఓబీఈ) పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సంచాకులు పరం ప్రీత్‌సింగ్ తెలిపారు. అన్ని ఓబీఈ గుర్తింపు పొందిన ఏజెన్సీలు పరీక్షల షెడ్యూల్‌ను ఎన్ఐఓఎస్ పోర్టల్‌లో 31 జనవరి2025 నాటికి పొందుపర్చాలని చెప్పారు. ఓబీఈ ఏజెన్సీలు అప్‌డేట్‌ల కోసం పోర్టల్‌ని క్రమం తప్పకుండా దర్శించాలని, పరీక్ష ప్రక్రియ సాఫీగా అమలులో ఏవైనా సమస్యలు ఉంటే హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ఫోన్ నంబర్లు 040-2475 2859, 040-24750712 లలో సంప్రదించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



సఫాయి కర్మచారీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆతువాలే) తెలంగాణ ఉపాధ్యక్షుడు గోరక్‌సింగ్ ఢిల్లీలో నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారీస్ మినిస్ట్రి ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ చైర్మన్ ఎం. వెంకటేశన్‌ను కలిసి విన్నవించారు. కర్మచారీల జీవన విధానం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. – అంబర్‌పేట

ఫీజురీయింబర్స్‌మెంట్ రాలేదని హాల్‌టికెట్లు ఇవ్వకపోవడం సరికాదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహనాయక్

రవీంద్రభారతి, డిసెంబర్ 20 : పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్‌ను వెంటనే ప్రభుత్వ విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహనాయక్ అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లో మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదివే విద్యార్థులకు ఫీజురియింబర్స్‌మెంట్ రాలేదని హాల్‌టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజుబకాయిలు చెల్లించకపోవడంతోనే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇంజినీరింగ్ కళాశాలల యాజమానులు ఫీజులు మొత్తం చెల్లిస్తేనే హాల్‌టిక్కెట్లు ఇస్తామని , మాకు ఫీజురీయింబర్స్‌మెంట్ రాలేదని పూర్తి ఫీజులు చెల్లిస్తేనే హాల్‌టిక్కెట్లు ఇస్తామని చెబుతున్నారని నరసింహానాయక్ పేర్కొన్నారు. ఫీజురియంబర్స్‌మెంట్ రాలేదని విద్యార్థులను కాలేజీ లోపలికి కూడా రానివ్వడంలేదన్నారు. ఇప్పటికైనా ఇంజినీరింగ్ కళాశాలల యజమానులు విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వాలని, లేకుంటే ప్రభుత్వం, ప్రవేటు యాజమాన్యాలే పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఈ సంసదసర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

గర్భిణికి సుల్తాన్‌బజార్ దవాఖాన వైద్యులు పునర్జన్మ

బిడ్డకు జన్మనిచ్చిన కవితతో దవాఖాన సూపరింటెండెంట్ అనూరాధ, వైద్యుల బృందం

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20 : తీవ్ర రక్తహీనతతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ గర్భిణీ ప్రాణాలను సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన వైద్యులు కాపాడి పునర్జన్మను ప్రసాదించారు. మహబూబాబాద్ జిల్లా జంగిలిగొం డ గ్రామానికి చెందిన పులి కవిత రెండవ కాన్పు నిమిత్తం నవంబర్ నె లలో సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో చేరింది. కవితను పరీక్షించిన వైద్యులు రక్తం తక్కువగా ఉందని గుర్తించారు. ఆటో ఇమ్యూన్ హెమోలైజిక్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించిన దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జాలెం అనూరాధ నిమ్స్ హెమటాలజిస్ట్ విభాగం, ఉస్మానియా న్యూరాలజీ విభాగం,అనస్థీషియా విభాగాల వైద్యుల బృందంతో కలిసి మెరుగైన వైద్యం అందించి ప్రసవం చేశారు. ప్రస్తుతం తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారు. తన ప్రాణాలను కాపాడిన వైద్యులకు కవిత కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన పద్యనాటక పోటీలు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 20 : శివాని ఆర్ట్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ, నాటక సమాజాల సమాఖ్య, రుద్ర శివ సాంస్కృతిక సంఘం, వ్యాస కళాక్షేత్రం సంస్థల సౌజన్యంతో తొమ్మిది రోజులుగా జరుగుతున్న పద్యనాటక పోటీలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ప్రముఖ నృత్య గురువు జ్యోతి పట్టాభిరామ్ శిష్య బృందం రాశి, సహన, సుచిత్రల భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. మైత్రి కళాపరిషతు మహాబూబ్‌నగర్‌కు శ్రీకృష్ణాంజనేయ యుద్ధం పద్యనాటకం నాటక ప్రియులలో భక్తిభావాన్ని పెంపొందించింది. నిర్వాహకులు పరమేశ్, పి. హరిప్రసాద్, శివనారాయణ పాల్గొని కళాకారులను సత్కరించారు.

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 20 : నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు కసిరెడ్డి మణికంటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి ఏఐఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడిని చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నాయకులను అసెంబ్లీ వరకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఎఐఎస్ఎఫ్ అధ్యక్షుడు కె. మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థ గందరగోళంగా మారిందని అన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించరాదన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేసేంతవరకు తాము పోరాటం చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలని కోరారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఫుడ్‌పాయిజన్‌లను నివారించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహాయ కార్యదర్శి బానోతు రఘురాంనాయక్, కార్యవర్గ సభ్యులు ఎం. లక్ష్మణ్, సంతోష్, మురళి, చైతన్య, అన్వర్, శరత్, శివ, ప్రణీత్, శ్రావణి, హరీశ్, రవితేజ పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

స్పోర్ట్స్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ తదితరులు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20 : విధి నిర్వహణలో ఉద్యోగులకు ఊరట కల్పించేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. శుక్రవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 11వ స్వామినాథన్ స్పోర్ట్ మీట్‌లో భాగంగా మహిళల ఇండోర్ ఆటల పోటీలను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్, కేంద్ర సంఘం కార్యదర్శి బి. శంకర్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, మాజీ సభ్యురాలు జానకి, ప్రత్యేక ఆహ్వానితులు సీమ ముజీబ్, కుమారి బి. రేచల్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ యేడాది 11వ వార్షిక స్పోర్ట్ మీట్-2025ను బి.స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీలలో జిల్లా పరిధిలోని అన్ని యూనిట్ల మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, రంగోలి పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో నాల్గవ రోజు కమర్షియల్ ట్యాక్స్ జట్టుపై ఛీఫ్ రేషన్ ఆఫీస్ జట్టు, డీఈవో జట్టుపై యూత్ ఫోర్స్ జట్లు విజయాలు సాధించాయని అన్నారు. హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, ఉమర్‌ఖాన్, సభ్యులు ఖాలేద్‌అహ్మద్, వైదిక్ శస్త్ర, ముఖీం ఖురేషి, శ్రీధర్‌నాయుడు, గీతాసింగ్, సుజాత పాల్గొన్నారు.

నిర్బంధాలతో న్యాయాన్ని అడ్డుకోలేరు

పోలీసుల అదుపులో బహదూర్‌పుర బీఆర్ఎస్ నాయకులు

చార్మినార్, డిసెంబర్ 20 : బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌లతో పోలీస్‌స్టేషన్‌లు నిండిపోయాయి. శుక్రవారం పాతనగరంలోని చార్మినార్, బహదూర్‌పుర, చంద్రయాణగుట్ట నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం నుంచే అదుపులోకి తీసుకుంటూ అక్రమ నిర్బంధాలను కొనసాగించారు. బహదూర్‌పుర, చార్మినార్, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మీర్ భాఖ్రీ, సాయి కిరణ్, పుపాప్పల రాధాకృష్ణ, గోపీనాథ్‌యాదవ్, దినేశ్‌కుమార్, సత్యనారాయణలతోపాటు పలువురు నాయకుల ను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీ సుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. సందర్భంగదా మాట్లాడుతూ.. ఫార్ములా ఈ రేస్ లో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీల అమల్లో తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతి పక్ష నాయకులపై ఆరోపణలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు.

ఉస్మానియాను ప్రస్తుత స్థలంలోనే నిర్మించాలి

బెజిని శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

అబిడ్స్, డిసెంబర్ 20 : జనావాసాల మధ్య గోషామహల్ పోలీస్ స్టేడియం స్థలంలో ఉన్న ఉస్మానియా దవాఖాన నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని ప్రస్తుతం ఉన్న స్థంలోనే నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానికులు ఆయనను కలిసి ఉస్మానియా దవాఖాన నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకు ఆందోళన చేపట్టాలని కోరగా వారికి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఇరుకు రహదారులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు దవాఖాన నిర్మించడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు ఆందోళన చేపడ్తామని ఆయన హెచ్చరించారు.

ఉస్మానియా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఉస్మానియా దవాఖానలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా బీఎంఎస్ యూనియన్ నాయకులు గొల్లపల్లి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం దవాఖాన ఆర్ఎంవో-1 డాక్టర్ జయక్రిష్ణను యూనియన్ సభ్యులు జీపీ క్రిష్ణ, చారి, మహేశ్‌లతో కలిసి ఆయన ఉద్యోగులు పడుతున్న సమస్యలను విన్నవించారు. ఈ విషయమై స్పందించిన ఆర్ ఎంవో-1 ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. –సుల్తాన్ బ జార్,డిసెంబర్ 20

యశ్వంత్‌పూర్ రైల్లో యువతి అదృశ్యం

హేమవతి

కాచిగూడ, డిసెంబర్ 20 : కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఓ యువతి అదృశ్యమైంది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూల్ జిల్లా హెమ్మిగనూర్ ప్రాంతానికి చెందిన నారాయణ కూతురు ఎం.హేమవతి(25) ప్రైవేటు ఉద్యోగి. శుక్రవారం కూతురు హేమవతితో కలిసి తండ్రి యశ్వంత్‌పూర్-ఎలహంక రైల్లో కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం-4లో దిగారు. తండ్రికి బాత్‌రూమ్‌కు వెళ్లివస్తానని చెప్పిన కూతురు అదృశ్యమైంది. వెంటనే తండ్రి నారాయణ కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే హెచ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

గుడిమల్కాపూర్‌లో అధికారుల పర్యటన

గుడిమల్కాపూర్‌లో సీవరేజీ పైపులైన్ నిర్మాణం కోసం శుక్రవారం జలమండలి అధికారులు పర్యటించారు. ఇక్కడ సీవరేజీ పైపులైన్ నూతనంగా కావాలని స్థానికులు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌కు విన్నవించగా ఆయన ఆదేశాలతో జలమండలి అధికారులు గుడిమల్కాపూర్‌లో పర్యటించారు. – మెహిదీపట్నం, డిసెంబర్ 20

రోడ్డు నిర్మాణానికి చర్యలు

మల్లేపల్లి డివిజన్ బడీ మసీద్ వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణానికి జీహెచ్ఎంసీ సర్కిల్-12 ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బడీ మసీద్ ప్రాంతంలో మట్టిని తరలించే పనులను పర్యవేక్షించారు. – మెహిదీపట్నం

ప్రభుత్వ భూమి కబ్జా ..

● ఫిర్యాదు చేసినా పట్టించుకోని తాసీల్దార్

ప్రభుత్వ భూమి కబ్జాచేసి రైతుల పంటపొలాలకు దారి మూసివేయడంతో పొలాలు ఎండిపోయిన దృశ్యాలు చూపెడుతున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్, రైతులు

రవీంద్రభారతి, డిసెంబర్ 20 : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం శివనేనిగూడంలోని సర్వే నంబర్ 34లోని 18 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని శివనేనిగూడం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు. అంతేగాక అందులోని విలువైన మట్టిని విక్రయిస్తున్నారని, ఆ భూమిలో ఉన్న గుట్టలను ఇటాచి మిషన్లతో ధ్వంసం చేసి కోట్లాది రూపాయల ప్రభుత్వ సంపదను దోచుకుంటున్నారని అన్నారు. స్థానిక తాసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్ లు కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని శివనేనిగూడ మాజీ సర్పంచ్ దేవనక దేవందర్ అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందలాది కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్థానిక తాసీల్దార్, ఆర్ఐ, సర్వయర్‌లు బడానేతలతో కుమ్మక్కై గుట్టలను తొలగించడమే గాక గుట్ట చుట్టుపక్కల వ్యవసాయం చేసుకునే రైతులను పొలాల్లోకి వెళ్లనివ్వకుండా దారిని మూసివేసి రైతులను దుర్భాషలాడుతూ, దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతుల పంటపొలాలు ఎండిపోతుండటంతో లబోదిబో అంటున్నారని ఆయన వెల్లడించారు. దీంతో రైతులు ఏమీ చేయలేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. భూ కబ్జాదారులు 18ఎకరాల12 గుంటల ప్రభుత్వభూమి ఆక్రమించారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. స్థానిక తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తే తీసుకోవడంలేదని, తానే రిజిస్ట్రర్ పోస్టు చేసి వారం రోజుల తరువాత కలిసినా పట్టించుకోవడలేదని, నాముందే కబ్జాదారులకు ఫోన్ చేసి రైతులకు 4గుంటల జాగా బాటకు ఇచ్చి మిగతా గుట్టలు మొత్తం చదును చేసుకొమ్మని చెప్పారని మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కబ్జాపై రెవెన్యూ, ప్రిన్సిపల్ సెక్రరటరీ, జిల్లా కలెక్టర్, ఆర్‌డీఓ దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి కబ్జాదారులు వారికి సహకరించిన స్థానిక తాసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్, లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

సబ్జీమండీలో అయ్యప్ప పడి పూజ

కార్వాన్ సబ్జీమండీలోని గంగపుత్ర సంఘం శ్రీ మణికంఠ సన్నిధానం అధ్వర్యంలో కర్రె వీరన్న నేతృత్వంలో 18వ అయ్యప్ప పడి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఆనందేశి విజయ్ కిశోర్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కట్టా లింగం తదితరులు పాల్గొన్నారు. గురు స్వాములు వినయ్, మురారి రాంబాబులు పూజలు నిర్వహించారు. – కార్వాన్, డిసెంబర్ 20

అయ్యప్ప స్వాముల వనభోజనం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ సంగం రామాలయం సన్నిధానం అయ్యప్ప స్వాములు శుక్రవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు లింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భరత్ పాల్గొని అయ్యప్ప స్వాములకు భోజనాలను అందించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి గురుస్వామి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దీక్షలో ఒక రోజు వన భోజనాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గురుస్వాములు వినేష్ సింగ్, కన్నయ్యగారి శ్రీనివాస్ యాదవ్, సదా పటేల్, గణేశ్, సుశీల్, నావల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం

రాహుల్‌గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్

అబిడ్స్, డిసెంబర్ 20 : పార్లమెంట్ ఆవరణలో పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ వ్యవహరించిన పద్ధతి ఏ మాత్రం బాగా లేదని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ అన్నారు. రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని జాంబాగ్ డివిజన్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ జుగుప్సాకరంగా వ్యవహరించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. బీజేపీ ఎంపీలు చంద్రసారంగి, ముఖేష్ రాజ్‌పుత్‌లు గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటనకు గాంధీ కుటుంబం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నర్సింగ్, వినోద్, రవి, హరి నాథ్, నందేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక సాగర్‌కు రతన్ టాటా అవార్డు

కాచిగూడ, డిసెంబర్ 20 : నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్రామ్‌రెడ్డి మహిళ కళాశాలలో 26 ఏండ్లుగా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో సేవలందిస్తున్న విద్యావేత్త, ప్రొఫెసర్ బి.రేణుకసాగర్‌ను రతన్ టాటా ఎక్స్‌లెన్సీ అవార్డు-2024కు ఎంపిక చేసినట్